సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 27 మార్చి 2025 | పేజీలు 8

# రేపు 'మీ సమస్య - మా పరిష్కారం'

- ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కొత్త కార్యక్రమం చేపట్టనున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్



రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** కర్నూలు నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 28వ తేదీన 'మీ సమస్య – మా పరిష్కారం' అనే కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నారు. కర్నూలు నియోజకవర్గానికి చెందిన ప్రజలందరూ 'మీ సమస్య - మా పరిష్కారం' కార్యక్రమానికి వచ్చి సమస్యలు తెలియజేయవచ్చని మంత్రి టీజీ భరత్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రి కార్యాలయంలోని శ్రీ ఆర్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాతో పాటు అన్ని

మిగతా 6లో

## ఉగాది మహోత్సవాలకు

# వేళాయె





2లో

- శ్రీగిరిపై నేటి నుండి ఈనెల 31 వరకు ఉగాది మహోత్సవాలు
- ప్రతి రోజు అమ్మవారికి విశేష అలంకారం,స్వామి అమ్మవార్లకు వివిధ వాహన సేవలు
- ఉగాది మహోత్సవాల్లో భక్తులకు స్వామివారి దూరదర్శనం
- 29న ప్రభోత్సవం,వీరాచార విన్యాసాలు,అగ్నిగుండ ప్రవేశం
- 30న ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగశ్రవణం, రథోత్సవం
- కన్నడ భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు..ప్రత్యేక దృష్టి సారించిన ఈవో ఎం.శ్రీనివాసరావు

## కర్నూలు జిల్లాలో మరో 2 వేల మెగావాట్స్

# విద్యుత్ ప్రాజెక్టులు

- త్వరలో ఉత్పత్తి ప్రారంభించనున్న జైరాజ్ ఇస్పాత్,జియో మైసూర్ కంపెనీలు
- కర్నూలులో 24 గంటలూ మంచినీరు అందించే పథకానికి ప్రణాళిక
- ట్రాఫిక్ నియంత్రణకు ఫ్లైఓవర్లు
- అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో దక్షిణ ఆసియాలో మొదటి స్థానంలో మద్దికెర
- గుండ్రేవుల,వేదవతి,ఆర్డీఎస్ ప్రాజెక్టుల ప్రస్తావన
- ముఖ్యమంత్రితో సమీక్షలో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** కర్నూలు జిల్లాలో మరో 2వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఈ సంవత్సరం చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష చెప్పారు. రెండు రోజులుగా రాష్ట్ర రాజధానిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్న జిల్లాల వారీ అభివృద్ధి సమీక్ష సమావేశంలో బుధవారం 2025-26 ఆర్థిక సంవత్స రంలో నిర్దేశించుకున్న కర్నూలు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను కలెక్టర్ వివరించా రు. విద్యుత్ శాఖకి సంబంధించి 315 మెగావాట్స్ సామర్ధ్యంతో కూడిన విండ్ ఎనర్జీ ప్రాజెక్టును త్వరతగతిన పూర్తి చేయనున్నట్లు, అలాగే 1680 మెగా వాట్స్ పంప్డ్ హైడ్రో సోలార్ పవర్ ప్రాజెక్టు కూడా ఈ సంవత్సరం ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో 2 అతి పెద్ద కంపెనీలు త్వరలోనే ఉత్పత్తి ప్రారంభించనున్నాయని కలెక్టర్ వివరించారు.

మిగతా 2లో

## మల్లన్న సేవలో

# ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కు జ్ఞాపికను అందజేస్తున్న ఈవో

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘ్ చాలక్ (ఆర్.ఎస్.ఎస్) చీఫ్ మోహన్ భగవత్ బుధవారం దర్శించుకున్నారు.ఆలయ రాజ గోపురం వద్ద ఆయనకు ఈవో శ్రీనివాసరావు,అధికారులు,అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆయనకు ఆహ్వానం పలికారు.శ్రీ స్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజలు అనంతరం వేద ఆశీర్వచనలతో శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలు, జ్ఞాపికతో సత్కరించారు.

## నంద్యాల మున్సిపాలిటీ..

# అవినీతి ఊడలమర్రి

6లో

- నాలుగు కీలకశాఖలు..ఆదాయ వనరులు
- ప్రతి పనికి ఒక రేటు..
- పైకం అందితేనే దస్త్రాలకు ఆమోదముద్ర
- కాసులు కురిపిస్తున్న రెవెన్యూ-పట్టణ ప్రణాళిక విభాగం
- కూటమి ప్రభుత్వంలో అక్రమ వసూళ్ళు మూడింతలు
- కీలక విభాగాల్లో ఆ నలుగురిదే హవా..!
- ప్రభుత్వ ఆదాయం గోరంత..అక్రమ ఆదాయాలు కొండంత




నంద్యాల మున్సిపల్ కార్యాలయం

## పట విజ్ఞానం..

# ఆయాన్‌కు పతకం

- నోబెల్ వరల్డ్ రికార్డ్స్‌లో మోక్ష ఆయాన్ నమోదు



నోబెల్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన మోక్ష ఆయాన్



2023లో సాధించిన పతకంతో మోక్ష ఆయాన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆ చిన్నారి వయస్సు మూడేళ్లు.. కాని ఆ చిన్నారి మేథస్సు..జ్ఞాపకశక్తి అద్భుతం అని చెప్పక తప్పదు. చాలా మంది ఇప్పటికప్పుడు చెప్పిన పాఠాలను మరిచిపోతుంటారు. అలాంటిది ఈ బుడతడు కేవలం 1 నిమిషం 55సెకన్లలో భారతదేశ చిత్రపటాన్ని అన్ని రాష్ట్రాల పేర్లతో పూర్తిచేసి ప్రపంచ రికార్డ్ నెలకొల్పాడు మోక్ష. వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌కు చెందిన సేవల శివ,

మిగతా 2లో

సూర్య



బహిరంగ ప్రకటన

నంద్యాల జిల్లా పరిసర ప్రాంత ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా షేక్ వడ్ల హుస్సేన్ బాషా S/Oషేక్.వడ్ల హుస్సేన్ సాహెబ్ ఇంటి.నెం.8-13(1), పోలూరు గ్రామం మరియు పోస్ట్ నంద్యాల మండలం మరియు జిల్లా నివాసితుడు దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తికి తనఖా రుణం వినియోగించుకొనుట కొరకు మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ఇండియా, పోలూరు శాఖ, పోలూరు వారిని సంప్రదించారు. మరియు సదరు ఆస్తిని (1) వలే కళావతమ్మ W/O లేట్ వి .ఈశ్వరప్ప మరియు ఆమె కుమారులు (2) వలే మల్లికార్జునుడు మరియు (3) వలే వీరభద్రుడు నుండి డాక్యుమెంటు నెం. 1035/2014 గల నమోదిత సేల్ డీడ్ తేదీః 13-11-2014 ప్రకారం సదరు షేక్ వడ్ల హుస్సేన్ బాషా S/O షేక్ వడ్ల హుస్సేన్ సాహెబ్ గారు కొనుగోలు చేశారు. దిగువ తెలిపిన ఆస్తి వారికి వారి తండ్రి (లేట్)వలే ఈశ్వరప్ప S/O వలే వీరప్ప గారిచే అన్-రిజిస్టర్డ్ వీలునామా తేదీః21-01-2014 ద్వారా సంక్రమించినది. ప్రస్తుతం సదరు షేక్ వడ్ల హుస్సేన్ బాషా S/O షేక్ వడ్ల హుస్సేన్ సాహెబ్ గారు దిగువ తెలిపిన ఆస్తి యొక్క స్వాధీనదారు మరియు అనుభవదారుగా ఉన్నారు. ఒకవేళ దిగువ తెలిపిన ఆస్తులపై ఎవరికైనా, ఏదైనా హక్కు/టైటిల్/ ప్రయోజనం/ క్లెయిమ్‌లుఉన్నచో వారు వారి క్లెయిమ్‌ను నిరూపించుటకు అవసరమైన రుజువుతో పాటు 10రోజుల్లోగా బ్యాంకును సంప్రదించాల్సిందిగా సూచించడమైనది. 10రోజుల్లోగా ఎటువంటి ప్రతిస్పందన అందనిచో అట్టి ఆస్తులపై ఏ విధమైన చార్జ్ / క్లెయిమ్/ తాకట్టు రుణభారం లేదని భావించబడును మరియు తనఖాతో బ్యాంకు ముందుకు సాగుతుంది.

షెడ్యూలు : నంద్యాల జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, పాణ్యం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లాలో గల, నంద్యాల మండలం, పోలూరు గ్రామ పంచాయతీ, పోలూరు గ్రామ పరిధిలోని ఇంటి ఆస్తి మరియు వివరాలు దిగువ తెలుపబడినవి. సర్వేనెంబర్ 402/2బి పైకి, విస్తీర్ణంః ఎ 0.09 సెంట్లు లేదా 435.6చ.గజాలు, ఇంటి నెం. 11-100,అసెస్‌మెంట్ నెం. 982, సరిహద్దులు : తూర్పు : సత్రం, పశ్చిమం : నల్లకాల్వ అబ్దుల్ రహిమాన్ స్థలం, ఉత్తరం : రస్తా, దక్షిణం రస్తా.

శాఖ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,పోలూరు శాఖ.

## పట విజ్ఞానం..
# ఆయాన్‌కు పతకం

(మొదటి పేజి తరువాయి)

స్వప్నికల కుమారుడు మూడేళ్ళ మోక్ష ఆయాన్ఇటీవల హైదరాబాద్‌లో నోబెల్ వరల్డ్ రికార్డ్స్ వారి సమక్షంలో నిర్వహించిన భారతదేశ చిత్రపటంలోని అన్ని రాష్ట్రాల పేర్లను 1నిమిషం 55సెకండ్లలో పూర్తిచేయడంతో అబ్బురపడ్డారు. చిత్రపటంపై రాష్ట్ర లేబుల్స్ కూడా లేకుండా గుర్తించి ఆశ్చర్యంలో ముంచెత్తాడు. ప్రపంచంలోనే ఇది వేగవంతమైన రికార్డు అని గుర్తిస్తూ నోబెల్ వరల్డ్ రికార్డు రిజిస్ట్రీ వారు ఈ బుడతడికి పతకాన్ని బహుకరించారు. కాగా ఇదే బుడతడు 2023లో కే వలం ఏడాదిన్నర వయస్సులోనే పజిల్ పరిష్కారం విభాగంలో ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో కూడా చోటు సంపాదించుకున్నాడు.

# కర్నూలు జిల్లాలో మరో 2వేల మెగావాట్స్ విద్యుత్ ప్రాజెక్టులు

(మొదటి పేజి తరువాయి)

జైరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్, జియో మైసూర్ కంపెనీల నిర్మాణాలు దాదాపు పూర్తయ్యాయని, మూడు నెలల్లో వాటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 7వేల ఎంఎస్ఎంఇల ద్వారా 9,360 మందికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో మద్దికెర మండలం సౌత్ రీజియన్‌లో మొదటి స్థానం సాధించిందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం నుండి కోటి 50లక్షల రూపాయలు వచ్చాయని, 18వ స్థానంలో నిలిచిన చిప్పగిరి మండలానికి కోటి రూపాయలు మంజూరయ్యాయని ఆయన చెప్పారు.

**కర్నూలులో 24 గంటల నీటి సరఫరాకు చర్యలు :** కర్నూలు స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తున్నామని కలెక్టర్ రంజిత్‌బాషా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించారు. కర్నూలు నగరంలో 24/7 మంచినీటి సరఫరా చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని ఆయన చెప్పారు. కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు అవసరమైన ప్రాంతాల్లో ఫైఓవర్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

కర్నూలు జిల్లా పశ్చిమ భాగంలో వలసలు కొనసాగుతున్నందున విద్యార్థుల కోసం శాశ్వత సీజనల్ వసతి గృహాల ఏర్పాటుకు అనుమతించాలని కలెక్టర్ కోరారు. అలాగే పందికోన రిజర్వాయర్‌కు కొన్ని మరమ్మత్తులు చేస్తే 40వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు. గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడికాలువ, వేదవతి ప్రాజెక్టుల నిర్మాణ ఆవశ్యకతను జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# నవోదయ ఫలితాల్లో విక్టరి ప్రభంజనం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** జనవరి 18వ తేదిన జరిగిన 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన విక్టరి నవోదయ శిక్షణా కేంద్రం నుండి 47 మంది ఎంపికయ్యారని శిక్షణా కేంద్రం డైరెక్టర్ చాంద్ బాష తెలిపారు. ఎంపికైన వారికి త్వరలో సర్టిఫికేట్ల పరిశీలన ఉంటుందని తెలిపారు. వరుసగా గత 22 సంవత్సరాలుగా కర్నూలు జిల్లాలోనే గాక అంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో కూడా ఎవరికి సాధ్యం కాని సీట్లను ప్రతి సంవత్సరం సాధించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రశ్నాపత్రంలో కొన్ని అనువాద ధోషాలు ఉన్నప్పటికి ఈ సంవత్సరం మరింత మంచి ఫలితాలు రావటం పట్ల తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. విద్యార్థుల కృషి, పట్టుదల, తల్లిదండ్రుల సహకారం మరియు ఉపాధ్యాయుల అంకితభావం వల్లనే ఈ ఫలితాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఫలితాలు మాలో మరింత బాధ్యతను పెంచుతున్నాయని అన్నారు. అతి తక్కువ ఫీజుతో ఎమ్మిగనూరు చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడుతున్నామని తెలుపుటకు గర్వపడుతున్నామన్నారు. గత వారంలో జరిగిన వినుకొండ వారి శర్మ ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ కు మా శిక్షణ కేంద్రం నుండి 35 మంది విద్యార్థులు ఉచిత వర్క్ షాప్ కు ఎంపికయ్యారని, అలాగే గురువారం రోజున హైదరాబాద్ లోని మాదాపూర్ శ్రీ చైతన్య సిఓ స్కూల్, వశిష్ఠ భవన్ బ్రాంచి వారిని ఎమ్మిగనూరుకు పిలిపించి 6,7,8,9వ తరగతుల ప్రవేశానికి మెరిట్ స్కాలర్షిప్ టెస్టును మన శిక్షణ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అకాడమిక్ సలహాదారు ఖాజబాష, ఉపాధ్యాయులు వికాస్ , పాపన్న, ఖాజ మోయినుద్దీన్ , రాజశేఖర్ , అంజలి, బాలరాజు, ఆన్సర్, ఏ. ఓ రజని మరియు హాస్టల్ నిర్వాహకులు కంబగిరి స్వామి, గౌరి, మహాలక్ష్మి, పుణ్యవతి మరియు మొదలగువారు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఈకేవైసీ గడువును పెంచాలి

**-ఐఎఫ్ టీయూ జిల్లా నాయకుడు బాలరాజు**



డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న ఐ.ఎఫ్.టీ.యూ నాయకులు.

**ఎమ్మిగనూరు అర్బన్, మేజర్ న్యూస్:** రేషన్ కార్డు ఈకేవైసీ చేసుకునేందుకు ఏప్రిల్ నెలాఖరు వరకు గడువును పొడగించాలని ఐ.ఎఫ్.టి.యుజిల్లానాయకులు బాలరాజు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై బుధవారం స్థానిక ఎమ్మిగనూరు డిప్యూటీ తహసీల్దార్‌కువినతిపత్రాన్ని అందజేశారు. రేషన్ కార్డు ఈకేవైసీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31వ తేదీవరకు సమయంఇచ్చిందన్నారు.అయితే గ్రామీణ ప్రజలు, సుదూర ప్రాంతాలలో ఉన్నటువంటి వారు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వరుసగా సెలవులు ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఈకేవైసీ చేసుకోవడం సాధ్యం కాకపోవచ్చన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు ఈకేవైసీ గడువును తక్షణమే పొడిగించాలని అలాగే ప్రభుత్వ అధికారులు ఇంటి వద్దకే వచ్చి ఈ కేవైసి ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి సత్యన్న, ఐ.ఎఫ్.టి యు నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# సారా విక్రేత అరెస్టు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని కొత్తబస్టాండ్ ప్రాంతంలో నాటుసారా విక్రయిస్తున్నారన్న సమాచారంతో నాల్గవ పట్టణ పోలీసులు దాడి చేసి భాస్కర్ అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బుధవారం ఎస్ఐ సమీర్ బాషాకు వచ్చిన సమాచారం మేరకు కొత్త బస్టాండ్ వెనకాల ఖాళీ ప్రదేశంలోఆత్మకూరు తాలుక సిద్దాపురం గ్రామానికి చెందిన బత్తుల భాస్కర్ అనే వ్యక్తి నాటుసారా విక్రయిస్తుండడంతో దాడి చేసి అతని వద్ద నుండి 10లీటర్ల నా టుసారాను స్వాధీ నం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు 259మంది గైర్హాజరు

**:- ఐదవరోజు ప్రశాంతంగా పరీక్షలు**

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**

కర్నూలు జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఐదవరోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. కర్నూలు జిల్లా నుండి పరీక్షలకు 31,686మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వారిలో మొత్తం 31,271మంది విద్యార్థులు హాజరయ్యారు. 259మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలను పర్యవేక్షించడానికి స్టేట్ అబ్జర్వర్ ఒకరు, జిల్లా అబ్జర్వర్ ఒక్కో పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె శామ్యూల్ పాల్ 6 పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ 42 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ 34 పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యా శాఖ అధికారి తెలిపారు.

**ప్రైవేటులో 352మంది గైర్హాజరు :** పదవ తరగతి 2024-25పబ్లిక్ పరీక్షలకు 3670మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 3318మంది అభ్యర్థులు హాజరయ్యారు. 352మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని
# డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీ



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అయితే ఆస్పత్రిలో డాక్టర్ లేకపోవడంతో అక్కడున్న సిబ్బంది వెంటనే మెడికల్ ఆఫీసర్ కు ఫోన్ ద్వారా సమాచారంఅందించడంతో వెంటనే వైద్యాదికారణిపెద్దకడుబూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి చేరుకున్నారు అయితే డిప్యూటీ డిఎంహెచ్ఓ మాత్రం అలాగే ఆపరేషన్ థియేటర్. ఐదు పడకల గదినితో పాటు మందులు స్టాక్ రిజిష్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నాట్లు సమాచారం. అంతే కాకుండా స్టాఫ్ సిబ్బంది పై కూడా ఆరా తీసి అక్కడ నుండి అమె వెళ్లి పోయారు.

# ఉగాది మహోత్సవాలకు వేళాయె

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :** ఉగాది మహోత్సవాలకు శ్రీగిరి ముస్తాబైంది.ద్వాదశ జ్యోతిర్లింగం,అష్టాదశ శక్తి పీఠలో ఒకటైన శ్రీశైల మహా క్షేత్రంలో నేటి గురువారం నుంచి ఈనెల 31వ తేదీ వరకు 5 రోజుల పాటు ఉగాది మహోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు శ్రీశైల దేవస్థానం అన్ని ఏర్పాట్లను చేస్తుంది. కర్ణాటక,మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్న నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు ఆయా విభాగాల అధికారులతో సమావేశమై భక్తులందరికీ స్వామిఅమ్మవార్ల దర్శన భాగ్యం సంతృప్తికరంగా జరిగేలా తగు చర్యలు తీసుకుంటున్నారు. కాలిబాట మార్గంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.ఆత్మకూరు వెంకటాపురం అడవి మార్గం గుండా పెచ్చెరువు, భీముని కొలను,కైలాస ద్వారం ద్వారా శ్రీశైల క్షేత్రానికి భక్తులు చేరుకుంటారు,శ్రీశైల దేవస్థానం తోపాటు వీరికి ఆయా ప్రాంతాల్లోని దాతల సహకారంతో అధికారులు త్రాగునీరు,అన్నదానం ఏర్పాట్లు,సేద తీరేందుకు చలువ పందిళ్లు,వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు.ఆయా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించిన దేవస్థానం ఈవో నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులకు తగు ఆదేశాలను జారీ చేస్తున్నారు.ఉత్సవాల ప్రారంభానికి ముందే భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలానికి చేరుకున్నారు. దీంతో ఈవో ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలిస్తూ కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి అధికారులకు తగు సూచనలు చేశారు.భక్తులకు ఎలాంటి లోటు లేకుండా అవసరమైన అన్ని అన్ని సౌకర్యాలు కల్పించాలని,అన్న ప్రసాద వితరణ చేసే సమయంలో భక్తులతో మర్యాదగా మెలగాలని,అధికారులు,సిబ్బంది పరస్పర సమన్వయంతో ఉగాది మహోత్సవాలను విజయవంతం చేద్దాం అన్నారు.

**నేటి నుండి స్వామివారి అలంకార దర్శనానికే భక్తులకు అనుమతి :** ఉగాది మహోత్సవాల సందర్భంగా ఐదు రోజులపాటు భక్తులందరికీ స్వామివారి దర్శనం భాగ్యం కల్పించడంలో భాగంగా అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తామని ఈవో తెలిపారు. భక్తులందరికీ గత 17 నుండి 26వ తేదీ వరకే స్వామివారి స్పర్శ దర్శనానికి అనుమతిస్తామని,ఉత్సవాలు ప్రారంభం నుండి ముగిసే వరకు అందరికీ అలంకార దర్శనమేనని ఆయన పేర్కొన్నారు.

**శాస్త్రోక్తంగా శ్రీస్వామిఅమ్మవార్ల కైంకర్యాలు :** ఉగాది మహోత్సవాల నిర్వహణలో శ్రీస్వామి అమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్ని శాస్త్రోక్తంగా జరగాలని ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులను, స్థానాచార్యులను ఈవో ఆదేశించారు.ఆయా ప్రత్యేక పూజాధికాలు నిర్ధేశించిన సమయానికి అంతా ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

**యాగశాల క్రతువులు :** 27వ తేదీ మొదటిరోజు ఉదయం 9గంటలకు దేవస్థా నం ఈవో శ్రీనివాసరావు, ఆలయాధికారులు, అర్చక స్వాములు,వేద,ఆగమ పండితులు యాగశాల ప్రవేశం చేసి వేదస్వస్తి,శివసంకల్పం, గణపతిపూజ, పుణ్యహవా చనం, చండీశ్వరపూజ, కంకణ పూజ, కంక ణధారణ, దుత్విగ్వరణం, అఖండదీపారాధన,వాస్తుపూజ, వాస్తు హెూమం,మండపారాధన, రుద్ర కలశస్థాపన, పంచా వరణార్చన, కలశార్చన, జపానుస్థానాలు, పారాయణలు నిర్వహిస్తారు. అలాగే భ్రమరాంబ దేవి ఆలయంలో విశేష కుంకుమార్చనలు, నవావరణా ర్చనలు, చండీహెూమాది క్రతువులు వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 5.30గంటల నుంచి సాయంకాలార్చనలు, చండీశ్వరపూజ, మండపారాధన, కలశార్చనలు,అంకురార్పణ, అగ్నిప్రతిష్టాపన, నిత్యహవనములు శ్రీభ్రమరాంబాదేవి ఆలయంలో విశేషకుంకుమార్చనలు, నవావరణార్చన,చండీహెూమం శ్రీ స్వామిఅమ్మవార్ల కల్యాణమహోత్సవము అనంతరం ఏకాంతసేవ తదితర పూజా కార్యక్రమాల్లో నిర్వహిస్తారు.అలాగే ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజు శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపిస్తారు.




**ఉగాది మహోత్సవాల్లో ముఖ్య కార్యక్రమాలు :** 27న స్వామి అమ్మవార్లకు బృంగి వాహన సేవ,అమ్మవారికి మహాలక్ష్మి అలంకారం,28న కైలాస వాహన సేవ, అమ్మవారికి మహా దుర్గ అలంకారం,29 న ప్రభోత్సవం,నంది వాహన సేవ,వీరాచార విన్యాసాలు,అగ్నిగుండ ప్రవేశం, అమ్మవారికి మహా సరస్వతి అలంకారం,30న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం, రథోత్సవం,రమావాణి సేవిత రాజరాజేశ్వరి దేవి అలంకారం,31న పూర్ణాహుతి,అశ్వ వాహనసేవ, అమ్మవారికి శ్రీభ్రమరాంబ దేవి నిజాలంకరణ.

## గిరిజన యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణ తరగతులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని టిఎస్ఎఫ్ ఆద్వర్యంలో సెట్కూరు సిఈఓ వేణుగోపాల్‌ను కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్బంగా టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప మాట్లాడుతూ జిల్లాలో ఎంతోమంది గిరిజన నిరుద్యోగ యువత ఉపాధి లేక జీవనాన్ని కొనసాగిస్తున్నారని అలాంటి వారిని ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక శిక్షణను సెట్కూరు ద్వారా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ నాయకులు అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పైప్‌లైన్ పనులు పూర్తి చేయడం అన్యాయం

– చెరువులు,కుంటలకు నీరు నింపాలి

– ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ



అధికారులతో మాట్లాడుతున్న నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రైతుల పొలంలో రైతుల ఆమోదం లేకుండా పైప్‌లైన్ పనులు పూర్తి చేయడం అన్యాయమని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ అన్నారు. ఓర్వకల్లు మండలంలోని పరిశ్రమలకు నీరు తీసుకురావడం కోసం పూడిచెర్ల, కేతవరం, గార్గేయపురం రైతులు భూములు కోల్పోయిన విషయంపై బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సందీప్ కుమార్,కర్నూలు తహాశీల్దార్ రమేష్‌బాబు, ఓర్వకల్లు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, ఏపిఐఐసి జడ్ఎం మధుసూధన రెడ్డిల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం పరిశ్రమల హబ్‌ను ఏర్పాటు చేసిందని వాటికి నీటి అవసరాల కోసం ముచ్చుమర్రి ఎత్తిపోతల కాలువ నుండి భారీ పైప్‌లైన్ తీసుకొస్తున్నారని వచ్చే దారిలో గార్గేయపురం, కేతవరం, పూడిచెర్ల గ్రామాల రైతుల పొలాలు పోతున్నాయని 2022లో ప్రభుత్వ అధికారులు నోటీసలు ఇచ్చారని వాటికి సమాధానంగా మా భూములు ఇవ్వలేమని మాకు అన్యాయం జరుగుతుందని అర్జీ ఇచ్చారన్నారు. ఆ తర్వాత గ్రామాల్లో రైతులతో ఎటువంటి గ్రామసభ జరుపకుండ రైతుల అనుమతి తీసుకోకుండా పైప్‌లైన్ పనులను తీసుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి పనులను పూర్తి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు రైతులు అడ్డుకున్నా అధికారులు, ఆర్డీఓను కలిసి రైతుల మొర వినిపించినా ఏమాత్రం స్పందించలేదని విమర్శించారు. గార్గేయపురం, కేతవరం, పూడిచెర్ల గ్రామాల్లో నీటికుంటలు, చెరువులకు మోటర్ల ద్వారా నీరు నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కేతవరం, గార్గేయపురం,పూడిచెర్ల రైతులు నాగన్న,శ్రీధర్, రంగస్వామి, బుగ్గ రాముడు, కురువ మధు, గార్గేయపురం వెంకటేశ్వర్లు, ఆరోగ్యం తమ్ముడు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తమ పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి




ప్రజల నుండి వినతిపత్రం అందుకుంటున్న గిరి మల్లేష్ గౌడ్

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** రైతులు ప్రతి ఒక్కరు రైతు రిజిస్ట్రేషన్ చేసుకొని గుర్తింపు కార్డు పొందాలని మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని బాపురం గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా భూమి ఉన్న ప్రతి రైతు కూడా రైతు సేవాకేంద్రం వద్దకు వెళ్లి రసీదు పొందాలని కోరారు.కార్యక్రమంలో విఏ ఏ లు విజయ్,ఇంద్రజ,ఏ ఈ ఓ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## పెంచిన ఇంటి పన్నులు తగ్గించకపోతే మరో పోరాటం



అడిషనల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగర కార్పొరేషన్ అధికారులు పెంచిన ఇంటి పన్నులు తగ్గించకపోతే మరో పోరాటం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పి నిర్మల, రాముడులు హెచ్చరించారు. బుధవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ముందు పెంచిన ఇంటి పన్ను తగ్గించాలని, విస్తరించిన కాలనీల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, రద్దయిన క్యాప్ ఆటోలను తిరిగి పునరుద్ధరించాలని మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ సిపిఎం పార్టీ ధర్నా కార్యక్రమం చేపట్టింది. సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఈ నెల 8వ తేదీ నుండి ప్రజా చైతన్య యాత్ర పేరుతో నగరంలో వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగిందని మా దృష్టికి వచ్చిన సమస్యలు మున్సిపల్ అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేయడానికి పెట్టే శ్రద్ధలో సగభాగం తాగునీటి సౌకర్యం కోసం కేటాయిస్తే నగరంలో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఇప్పటికైనా నగర ప్రజలపై భారం వేయకుండ పెంచిన పన్నులు తగ్గించాలని జీవో నెంబర్ 198ని రద్దు చేయాలన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన అడిషనల్ కమీషనర్‌కి వినతిపత్రం అందించారు. సిపిఎం నగర నాయకులు సాయిబాబా, సుధాకరప్ప, నరసింహులు,విజయ్, షరీఫ్, అబ్దుల్లా, రామకృష్ణ, నగేష్, అలివేలమ్మ, అరుణ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థుల ర్యాలీ



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని స్కూలు, కళాశాలల కూడళ్లల్లో విద్యార్థినీ, విద్యార్థులకు, ప్రజలకు, వాహన డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్‌పై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, ఏఎస్పీ మందా జావళి సూచనలతో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నంద్యాల పబ్లిక్ స్కూల్, రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పట్టణ కేంద్రంలోని శ్రీనివాస సెంటర్ వద్ద రోడ్డు భద్రతపై, నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు శ్రీనివాససెంటర్ వద్ద ట్రాఫిక్ నిబంధనలపై ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్



**ఆలూరు,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిస్కారం కోసమే ప్రతి బుధవారం టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు టీడీపి యువ నాయకులు గిరిమల్లేష్ అన్నారు.బుధవారం పట్టణంలో టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదుల ను స్వీకరించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకున్నారు.ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వం అందించే రుణాలను,కుట్టు మిషన్ లను టీడీపీ కార్యకర్తలు సద్వినియోగం చేసులోవాలని అన్నారు. మండల కన్వీనర్ అశోక్ యాదవ్ ,మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ రాం నాథ్ యాదవ్, డిసిసి ఛైర్మెన్ కిష్టప్ప,రాము యాదవ్, సూరి, అంజి,నరసప్ప,అంబన్న లు పాల్గొన్నారు.

## నాటుసారాకు దూరంగా ఉండండి

– ప్రచార రథంతో అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి

**కోసిగి మేజర్ న్యూస్ :** నాటుసారాను తాగి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు. బుధవారం దొడ్డిబెళగల్, పెద్దకడుబూర్, మేకడోణ, ముచ్చగిరి, కల్లుకుంట, హెచ్.మురివిణి, హనుమాపురం గ్రామాలలో నాటుసారా నిర్మూలనకై ప్రచార రథంతో అవగాహన కల్పించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 2.0 అనే కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో చేపడుతున్నామన్నారు. నాటుసారా తాగినా.. తయారుచేసిన కఠినచర్యలు తప్పవన్నారు. నాటుసారా నిర్మూలనకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## లైంగిక నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు



మాట్లాడుతున్న జడ్జి మల్లేశ్వరి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎవరైనా 18సం॥లలోపు పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి అన్నారు. బుధవారం న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో ఈ తాండ్రపాడు గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి ఫోక్సో యాక్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మల్లేశ్వరి మాట్లాడుతూ లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. పిల్లలు లైంగిక వేధింపులకు పాల్పడకుండ ఈ ఫోక్సో యాక్ట్ ఉపయోగపడుతుందన్నారు. ఈ ఫోక్సో కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టు కలదని తెలిపారు. పిల్లలకు ఏదైన సమస్య వస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి ఫోన్ చేసి చెప్పవచ్చన్నారు. ఈ సదస్సులో హెడ్‌మాస్టర్ లక్ష్మి శైలజ, టీచర్స్ విజయలక్ష్మి, డేవిడ్ రవిశేఖర్,సునీల్,సర్పంచ్ బాలపీర పాల్గొన్నారు.

## నంద్యాల మీదుగా వారంతపు సమ్మర్ స్పెషల్ రైళ్లు



ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా మీదుగా సంత్రగచి(కలకత్తా) నుంచి యశ్వంత్ పూర్(బెంగళూరు)వరకు వారంతపు సమ్మర్ స్పెషల్‌రైళ్లు ఏప్రిల్ నెలలో మొత్తం 8 ట్రిప్పులు నడువనున్నాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని డోన్, జిల్లా కేంద్రం నంద్యాల రైల్వేస్టేషన్ మీదుగా ఏప్రిల్ నెలలో వారంతపు రైలు నెంబర్ 02683 షాలిమార్ నుంచి యశ్వంత్‌పూర్ వరకు సమ్మర్ స్పెషల్ రైలు ప్రతి శుక్రవారం ఏప్రిల్ నెలలో 4,11,18,25తేదీలలో మధ్యాహ్నం 3.30గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి డోన్ మీదుగా యశ్వంతపూర్‌కు అర్ధరాత్రి 12.55నిమిషాలకు చేరుకుంటుందని, తిరుగు ప్రయాణంలో 02684 యశ్వంత్‌పూర్ నుంచి ప్రతి శనివారం ఏప్రిల్ నెలలో 5,12,19,26 తేదీలలో ఉదయం 4.55గంటలకు బయలుదేరి డోన్ మీదుగా నంద్యాలకు మధ్యాహ్నం 12.20గంటలకు చేరుకుని శాలిమర్‌కు బయలుదేరుతుందని తెలిపారు. ఈ రైలు ట్రెయిన్ ఆన్ డిమాండ్‌గా పరిగణించి దక్షిణ మధ్య రైలే అధికారులు ఈ రూట్‌లో ప్రయాణికుల కోసం ఈ ఏప్రిల్ నెల మొత్తం 8ట్రిప్పులు నడుపుతారని తెలిపారు. ఈ సౌకర్యం కల్పించిన దక్షిణమధ్య రైల్వేకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు.

## మార్కెట్ యార్డులో రైతులకు మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న మార్కెట్ యార్డ్ ఏడీ. సత్యనారాయణ మూర్తి,కార్యదర్శి సునీతలు.

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు పట్టణంలో ఉన్నటువంటి మార్కెట్ యార్డు లో వారపుసంత సందర్భంగా పశువులు క్రయ,విక్రయాలకు వచ్చిన రైతులకు వేసవి కాలం దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు మార్కెట్ యార్డు జిల్లా ఏడీ.సత్యనారాయణ మూర్తి,కార్యదర్శి సునీతలు తెలిపారు.బుధవారం ఆలూరు మార్కెట్ యార్డులో రైతులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆయా మార్కెట్ యార్డులలో చలి వేంద్రాలు,మజ్జిగ పంపిణీ కేంద్రాలను చేపట్టాలని అదేశించారని తెలిపారు. ఆలూరు మార్కెట్ యార్డు తనిఖీలో భాగంగా రికార్డులను తనిఖీ చేసి చిప్పగిరి రైతు గోడౌన్ లను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రంగన్న,ప్రభాకర్,సూపర్ వైజర్ పార్వతి, సిబ్బంది సుబ్బారెడ్డి లు పాల్గొన్నారు.

సూర్య





# కొండ నిండా.. కన్నడ భక్తులు







నేటీ నుండి ప్రారంభం కానున్న ఉగాది మహోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైలం కొండపై కన్నడ భక్తులు నిండిపోయారు.ఏ వైపు చూసినా కన్నడ భక్తులతో శ్రీగిరి క్షేత్రం కిక్కిరిసింది.క్షేత్ర పరిధిలో కన్నడ భక్తుల డ్యాన్సు,భజనలు, ప్రత్యేక పూజలతో అధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శ్రీశైల మహాక్షేత్రంలో గురువారం నుంచి ఐదు రోజుల పాటు జరుగనున్న ఉగాది ఉత్సవాలను పురస్కరించుకుని కర్ణాటక, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల నుంచి కన్నడ భక్తులు వేలాదిగా శ్రీశైలం చేరు కున్నారు.పలువురు భక్తులు తమ సొంతగ్రామాల నుంచి పాదయా త్రగా తరలివస్తున్నారు.పాదయాత్రలో మల్లికార్జున స్వరూపమైన కంబి (పల్లకీ)ని భుజాన మోసు కుంటూ, కాళ్లకు కర్రలు కట్టుకుని తరలివస్తున్నారు.అంతేకుండా ఎండవేడిమిని సైతం లెక్కచేయ కుండా వృద్ధులు, చిన్నపిల్లల తల్లులు,మహిళలు సైతం మల్లన్నపై భక్తితో నల్లమల అటవీ ప్రాంతం గుండా పాదయాత్ర చేసుకుంటూ తరలివస్తున్నారు. కన్నడ భక్తుల శివనామస్మరణతో నల్లమల అటవీప్రాంతం మారుమోగుతుంది. శ్రీశైలం,మేజర్ న్యూస్:





## అర్ధరాత్రి 12 గంటల నుంచి శ్రీశైలానికి 24 గంటల అనుమతి



దోర్నాల అటవీ శాఖ చెక్‌పోస్టు

**శ్రీశైలం,మేజర్ న్యూస్ :**ఉగాదిమహోత్సవాలను పురస్కరించుకొని నేటి అర్ధరాత్రి 12 గంటల నుంచి ఈనెల 31 అర్ధరాత్రి 12 గంటల వరకు 24 గంటలు వాహనాలను చెక్పోస్టుల వద్ద అనుమతిచ్చనున్నారు. దోర్నాల,శిఖరేశ్వరం అటవీ శాఖ చెక్ పోస్ట్ ల వద్ద సాధారణ రోజుల్లో రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు ఎలాంటి వాహనాలను అనుమతించరు.అయితే ప్రస్తుతం ఉగాదిమహోత్సవాల్లో భాగంగా వాహనాల రాకపోకలను ఐదు రోజులు పాటు 24 గంటలు అనుమతించనున్నారు.

## శ్రీశైలంలో ఓ భక్తుడికి తీవ్ర గాయాలు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం క్షేత్రంలో రేపటి నుండి ఉగాది మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో కర్ణాటక,మహారాష్ట్రల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చా రు.కాగా బుధవారం రాత్రి శ్రీశైలంలోని సిద్ధ రామప్ప కాంప్లెక్స్ పైనుండి ఓవ్యక్తి కిందకుదూకిన సంఘటన చోటుచేసు కుంది.అక్కడ ఉన్న వారు తెలిపిన వివరాల మేరకు ఓ భక్తుడు పై నుంచి కిందకు దూకినట్లు కొన ఊపిరితో ఉన్న అతన్ని వైద్య శాలకు తరలించినట్లు పేర్కొన్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఈ రహదారికి గ్రహణం వీడేనా..
# నిర్మాణ పనులు జరిగేనా..

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది క్షేత్రం నుంచి వ్యవసాయ కళాశాల వరకు చేపట్టిన 3 కి .మీ రహదారికి పట్టిన గ్రహణం వీడేనా దారి నిర్మాణ పనులు జరిగేనా అంటూ ప్రజలు, రైతులు విమర్శిస్తున్నారు. ఈ 3 కి.మీ దారికి అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతుండటంతో ప్రజలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో 8 కి.మీ దారికి అంచనాలు పంపి 5 కి.మీ దారిని పూర్తి చేశారు. బోయలకుంట్ల మెట్ట నుంచి వ్యవసాయ కళాశాల వరకు ఈ దారిని పూర్తి అప్పటికి ప్రభుత్వం పూర్తి చేసింది. వ్యవసాయ కళాశాల నుంచి మహానంది వరకు వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మంజూరైనా ఈ దారి నిర్మాణ పనులు చేపట్టలేదు. రాజకీయాలతో నిలిచిపోయిన ఈ దారి పనులను కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాత టెండర్లను పునరుద్ధరించి రూ. 7.46 కోట్లతో నిర్మాణ పనులకు అనుమతులు తెచ్చారు. జనవరి నెలలో ఎమ్మెల్యే బుడ్డా భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి పనులను ప్రారంభించారు. ప్రారంభించిందే మొదలు ఈ దారికి అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. అటవీ శాఖ అధికారులు రోడ్డు వెడల్పుకు అనుమతులు లేవంటూ భూమి మా శాఖ పరిధిలో ఉంది అంటూ అడ్డగించారు. దీనిపై ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో సైతం ప్రస్థావించి అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకొచ్చి తిరిగి పనులను ప్రారంభించారు. ప్రస్తుతం ఈ దారి వెడల్పునకు విద్యుత్ స్తంభాలు అడ్డుగా నిలిచాయి. విద్యుత్ స్తంభం తొలగింపుకు కాంట్రాక్టర్ ఆర్ అండ్ బి అధికారులు, విద్యుత్ శాఖకు నివేదికలు పంపినా వారు ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఈ దారిలో ప్రయాణించే రైతులు, భక్తుల ఎన్నో ఏళ్ల కల కలగానే మిగిలిపోతోంది. దారి నిర్మాణం వేగవంతమవుతుంది అనుకుంటే అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతుండటంతో ప్రజలు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. విద్యుత్ స్తంభాల తొలగింపుకు రూ. 40 లక్షల దాకా ఖర్చు వస్తుందని కేవలం రూ. 20 లక్షలు మాత్రమే ఉన్నట్లు విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్‌కు తెలిపినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ఈ రోడ్డు నిర్మాణ పనులకు గ్రహణాన్ని తొలగించి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని భక్తులు, రైతులు, ప్రజలు కోరుతున్నారు.



దారికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు

### స్తంభాలు తొలగింపునకు నివేదికలు పంపాం – ఏఈ ప్రభాకర్ రెడ్డి



మాట్లాడుతున్న ఏఈ ప్రభాకర్ రెడ్డి

మహానంది నుంచి వ్యవసాయ కళాశాల వరకు రోడ్డు వెంట ఉన్న స్తంభాల తొలగింపునకు నివేదికలు పంపామని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రహదారి నిర్మాణానికి అడ్డుగా ఉన్న స్తంభాల తొలగింపుపై వివరణ అడుగగా ఉన్నతాధికారుల నుంచి అనుమతులు వస్తే వెంటనే పనులు ప్రారంభించి దారి నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు.

# అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదు - ఎమ్మెల్యే కోట్ల





**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం బేతంచెర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిధి గృహం నందు ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఆయా గ్రామాల ప్రజలు భూ సమస్యలు, పింఛన్లు,విద్యుత్,నీటి సరఫరా, గ్రామాల్లో మౌలిక వసతుల కోసం వినతులు అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన వినతులు ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా సమస్యలను పరిష్కరించాలని సూ చించారు.పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని తెలిపారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

**మాజీమంత్రి ఆరోపణలు సరికాదు :** మాజీ మంత్రి బుగ్గన తెలుగు దేశం పార్టీపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ప్రజలకు ఉపయోగంలేదని డోన్ లో నిర్మించిన వైద్యశాల,బేతంచెర్ల, ప్యాపిలి పట్టణాలలో నిర్మించిన భవనాలు పూర్తి స్థాయిలో నిర్మించలేదని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభలు చేశారే తప్ప ఎక్కడ పూర్తి స్థాయిలో ప్రభుత్వ భవనాలు నిర్మించలేదని, గోరుకల్లు రిజర్వాయర్ నుంచి వచ్చే వాటర్ గ్రిడ్ పూర్తి కాకముందే ప్రారంభం చేసి ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.

**కార్యకర్తల సమావేశంలో అసహనం :** కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నాయకులపై, కార్యకర్తలపై అసహనం వ్యక్తం చేశారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సరైనది కాదని తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తుందని ప్రతి ఒక్కరు పార్టీకి విధేయులుగా పనిచేయాలని ఏవైనా సమస్యలు ఉన్నచో నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# ఎంపిపి ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల పరిషత్ అధ్యక్షురాలి(ఎంపిపి) ఉప ఎన్నిక గురువారం నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారిణీ, ఎస్సి కార్పోరేషన్ ఈడి తులసీదేవి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె నేటి దినపత్రిక సూర్యతో మాట్లాడుతూ మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి గురువారం ఉదయం 10:00లకు ఎంపిటిసి లందరూ చేరుకోవాలన్నారు. అనంతరం 11:00 గంటలకు ఎంపిపి ఉప ఎన్నిక ప్రక్రియ ప్రారంభమౌతుందన్నారు. ఎంపి టిసిలు వారి చేతులు ఎత్తే పద్ధతి ద్వారా ఎంపిపి ఎన్నిక నిర్వహిస్తామన్నారు. ఎన్నికకు సంబందించి ఇప్పటికే 17 మంది ఎంపిటిసి సభ్యులకు రిజిష్టర్ పోస్టు ద్వారా, మొబైల్స్ ద్వారా సమాచారం అందించామన్నారు. వైయస్ఆర్‌సిపి తరుపున మండల అధ్యక్షు రాలిగా దేశాయి లక్ష్మిదేవికి పార్టీ కార్యాలయం నుండి భీ-ఫామ్ అందించడంతో జిల్లా వైయస్ఆర్‌సిపి నాయకులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, వైయస్ఆర్‌సిపి అనుబంద విభాగాల పంచాయితీరాజ్ అధ్యక్షులు ఎం.శ్రీరామ్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు గట్టు ఆరీఫ్‌లతో కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకొని ఎన్నికల అధికారి తులసిదేవికి నామినేషన్ పత్రాన్ని అందజేశారు. దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డిలు ఇద్దరు కలిసి రావడంతో మండలం లోని వైకాపా నాయకుల లో ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. రానున్న రోజుల్లో వైయస్ఆర్‌సిపికి పూర్వవైభవం వస్తుందని జిల్లా వైకాపా అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎం.శ్రీరామ్‌రెడ్డి కొనియాడారు.



నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారిణీకి అందిస్తున్న వైకాపా నేతలు

# వన్యప్రాణుల ఘర్షణలో పశువులను కోల్పోయిన రైతులకు పరిహారం

**ఆదోని, మేజర్ న్యూస్ :** వన్యప్రాణుల ఘర్షణలో పశువులను రైతులకు చెక్కు ద్వారా పరిహారం అందజేయడం జరిగిందని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో ఆటవీ శాఖ అధికారులతో కలిసి వన్యప్రాణుల ఘర్షణతో పశువులను కోల్పోయిన 14మంది రైతులకు రూ.1,79,600లు పరిహారం అందజేశారు. పశువులు కోల్పోయిన రైతులకు పరిహారం అందజేశారు. గౌడగల్ గ్రామానికి చెందిన దస్తగిరి రూ.8,500/లు, కోటేకల్ గ్రామానికి చెందిన గడ్డం హనుమంతు రూ.6వేలు, కోసిగి గ్రామానికి చెందిన నాగరాజుకు రూ.8,900లు, ఓటుకూరు గ్రామానికి చెందిన చెన్నప్ప రూ.14వేలు, పీకలగట్టు గ్రామానికి చెందిన నరసింహులుకు రూ.13వేలు, మరికొందరి చొప్పున పరిహారం మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు రేంజ్ అధికారి తేజస్వీ, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు చెక్కులను అందజేస్తున్న సబ్ కలెక్టర్

# కష్టపడి చదివితే విజయం మనవెంటే..

## - సీఐ మస్తాన్‌వలి



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** క్రమశిక్షణతో కష్టపడి చదివితే విజయం మన వెంటనే ఉంటుందని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మస్తాన్ వలి పేర్కొన్నారు. బుధవారం నారాయణ ప్రైమ్ స్కూల్లో నవోదయలో మూడు సీట్లు కైవసం చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మస్తాన్ వలి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ ఆచారి మాట్లాడుతూ, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంగలి మధు సూదన్, డబ్బుల విష్ణుప్రియ, లక్ష్మీ ప్రసన్న, నవోదయ సీట్లు సాధించడం చాలా సంతోషకరమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేసిన మార్గంలో వెళ్తే విజయాలు మనకు చేకూరుతాయన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విజయాలు సాధించాలంటే ఇష్టపడి కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీజీ వెంకటేష్ ఇండోర్ స్టేడియం పునఃప్రారంభం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న ఇండోర్ స్టేడియం మరమత్తులు పూర్తి చేసుకుని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య బసవరావు బుధవారం ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తన సొంత నిధులు రూ.10లక్షలతో ఆధునీకరణకు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రీడల్లో సాధన చేసి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి విజయ కుమార్ నాయుడు, యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ శివకిషోర్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి విసి బ్యాడ్మింటన్ ఆడి ఉత్సాహ పరిచారు.



స్టేడియాన్ని ప్రారంభిస్తున్న యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య బసవరావు

# రహదారి భద్రత, హెల్మెట్‌పై అవగాహన

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రహదారి భద్రత నిబంధనలు, హెల్మెట్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు. బుధవారం నగరంలోని రాజ్‌విహార్ సెంటర్‌లో బి ఫార్మసీ, నారాయణ ఇం.మీ స్కూల్‌కు చెందిన 50మంది విద్యార్థులతో రహదారి భద్రత, హెల్మెట్ వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు రహదారి నియమ, నిబంధనలు పాటించి ప్రాణాపాయం నుంచి తమను తాము రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఎస్ఐ హుస్సేన్, ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.




ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న సిఐ మన్సూరుద్దీన్

# రామాలయ నిర్మాణానికి స్థలం ఇప్పించాలి

## - కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ

**ఆదోని, మేజర్‌న్యూస్ :** రామాలయ నిర్మాణానికి స్థలం ఇప్పించాలని వెల్లాల లలితమ్మ పేర్కొ న్నారు. బుధవారం అమరావతి నగర్ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పార్థ సారధిని కలిసి వినతిపత్రం అంద జేశా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అమరా వతిలో 400 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. హిందూ దేవాలయం లేదని, అందువలన పండుగలకు, పెళ్లిళ్లు చేసుకోవడానికి పేద ప్రజలు ఇబ్బందులకు గురవు తు న్నారన్నారు. ఎమ్మెల్యే స్పందించి తప్పకుండా కాలనీలో దేవస్థానం నిర్మించుకోవడానికి రెవి న్యూ అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, సీనియర్ నాయకుడు దేశాయి చంద్రనప్ప, అసెంబ్లీ కో- కన్వీనర్ నాగరాజు గౌడ్‌లు ,వెల్లాల మధుసూదన్ శర్మ,పెద్ద ఎత్తునకాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# పంట ఉత్పత్తుల అమ్మకాలు నిలుపుదల

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఈ నెల 28వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పంట ఉత్పత్తుల అమ్మకాలను నిలిపి వేశామని మార్కెట్‌యార్డు కార్య దర్శి జయలక్ష్మి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉగాది పండుగను పురస్కరించుకుని మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించామని పేర్కొన్నారు. కావున రైతులు మార్కెట్‌యార్డుకు పంట ఉత్పత్తులను తీసుకురావద్దని ఆమె సూచించారు.

# ప్రజల ఇబ్బందులు ఎదురుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొనకుండా మౌళిక వసతదులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కె ఈ శ్యాంబాబు పేర్కొన్నారు. బుధవారం ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు పత్తికొండ నియోజకవర్గం లోని మండలాల నుండి వివిధ సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు తెలియజెసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఈ శ్యాంబాబు మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన అర్జీలను సకాలంలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ వేసవి కాలంలో తాగు నీటి సమస్యరాకుండా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. అధికారులు రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు

సూర్య

గురువారం | 27 మార్చి 2025

# కేసీ రైతులు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు

**లక్షల జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యే లు నీళ్లు అందించాల్సిన బాధ్యత మీదే**



సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని 16వలాకు కింద కేసీ కెనాల్ రైతాంగం ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారని, లక్షలరూపాయలు జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యేలు నీళ్లు అందించాల్సిన బాధ్యత మీదేనని భూమా కిషోర్ రెడ్డి హితవు పలికారు. బుధవారం ఆయనతన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆళ్లగడ్డకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె కెసి కెనాల్‌ను పరిశీలించి రైతులకు కేసీ కెనాల్ నీరు రాకుండా ఉంటే వైసిపి నాయకులు గాడిదలు కాస్తున్నారా అని చెప్పడం జరిగిందన్నారు. ఆమె మతి ఉండి మాట్లాడుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. లక్షల జీతాలు తీసుకుంటున్న ఎమ్మెల్యేలు మీకే రైతులకు నీళ్లు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు.వైసీపీనాయకులతో మీకేం పని అని అన్నారు. 16 లాకు కింద కేసికి నీళు ఎక్కడ వస్తున్నాయని ఆయన అన్నారు. ఆ ప్రాంత రైతులు ఆత్మహత్యలే శరణం అంటున్నారని మీరు ఆళ్లగడ్డలో ఉన్నారు కదా ఏమి చేస్తున్నారనిప్రశ్నించారు. ప్రభుత్వము అధికారంలో ఉండి మీరు ఇలా మాట్లాడడం తగదన్నారు. రైతులకు అందించాల్సిన రైతు భరోసా ఇన్పుట్ సబ్సిడీ క్రాఫ్ ఇన్సూరెన్స్ ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. ఆళ్లగడ్డలో అవినీతి పరాకాష్టకు చేరుకుందనీ భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు. 40 సంవత్సరాల మా బాబాయి పిన్ని, అలాగే గంగుల కుటుంబాలు పరిపాలించాయని ఇలాంటి దిక్కుమాలిన పరిస్థితి ఎక్కడ లేదన్నారు. అసెంబ్లీలో శిల్పా వెంచర్ గురించి మాట్లాడిన ఎమ్మెల్యే ఆళ్లగడ్డ నియోజకవర్గ సమస్యల గురించి మాట్లాడింటే బాగుండేదన్నారు. శిల్పా వెంచర్ లేఅవుట్ వేసి ప్రజలకు అమ్ముకున్నారని ప్రజలు ప్రస్తుతం అక్కడ నివాసం ఉంటున్నారని గమనించాలన్నారు. కేసీ కెనాల్ రైతాంగానికి నీరు అందేలాచర్యలు తీసుకోవాలనిఆయన కోరారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చి తల్లికి వందనం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు హామీలు తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నంద్యాల మున్సిపాలిటీ..అవినీతి ఊడల మర్రి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** ఊడల మర్రి గురించి ఎవరికీ తెలియంది కాదు..మర్రి చెట్టు ఊడలు పరిసర ప్రాంతానంతా విస్తరిస్తాయి. వేర్ల సంగతి ప్రత్యేకంగా చె ప్పాల్సిన పని ఉండదు. జిల్లాలోని నంద్యాల మున్సిపాలిటీలో అవినీతి ఊడల మర్రిని తలపిస్తోంది. మున్సిపాలిటీలోని ఆ శాఖ ఈ శాఖ అని కాకుండా ప్రతి శాఖలో అక్రమ వసూళ్ల అవినీతి జాడలు విస్తరించుకుంటూ పోతున్నాయి. కీలకమైన ప్రతి శాఖలో అవినీతికి అంతం లేకుండా కనిపిస్తోంది. మున్సిపాలిటీలోని రెవెన్యూ, పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగాలు ఆదాయ వనరులుగా మారిపోయాయి. ప్రతి విభాగంలో ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించారు. కూటమి ప్రభుత్వంలో అక్రమ వసూళ్లు మూడింతలు పెంచేశారు. మున్సిపాలిటీలో పనికి పైకం అందితేనే దస్త్రాలకు ఆమోద ముద్ర పడుతోంది. కీలకమైన రెవెన్యూ, పట్టణ ప్రణాళిక విభాగాలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. నాలుగు విభాగాల్లో ఆ నలుగురి చక్రం తిప్పుతున్నారు. మున్సిపాలిటీ నుంచి ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది గోరంత అయితే అక్రమ ఆదాయాలు కొండంతగా కనిపిస్తున్నాయి. నంద్యాల మున్సిపాలిటీలో అక్రమ వసూళ్ల అవినీతి అంతులేని కథను తలపిస్తున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది..

జిల్లాలో నంద్యాల మున్సిపాలిటి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటిగా కొనసాగుతుంది. నూట ఇరవై ఆరు సంవత్సరాల చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటిలో అక్రమ వసూళ్ళ అవినీతి పెట్రేగిపోయింది. మున్సిపాలిటిలోని రెవెన్యూ, పట్టణ ప్రణాళికా విభాగం, ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగం కీలకంగా ఉన్నాయి. నాలుగు శాఖల్లో నలుగురి హవ కొనసాగుతుంది. మున్సిపాలిటికి ప్రధాన ఆదాయ వనరులైన రెవెన్యూ, పట్టణ ప్రణాళిక విభాగాలు అక్రమ వసూళ్ళ అవినీతిలో మొదటి రెండు స్థానాల్లో కనిపిస్తున్నాయి. ఆ రెండు శాఖల నుంచి ప్రభుత్వానికి సమకూరే ఆదాయం గోరంతగా కనిపిస్తుండగా అక్రమ వసూళ్ళ ఆదాయం కొండంతగా కనిపిస్తుంది. మున్సిపాలిటిలో ప్రతి విభాగంలో ప్రతి పనికి ఒక ధరను నిర్ణయించారు. నిర్ణయించిన పైకం చెల్లించిన తర్వాత దస్త్రాలకు ఆమోద ముద్ర పడుతుంది. గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ వసూళ్ళు గతంతో పోలిస్తే రెండింతలు పెరగగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ వసూళ్ళను మూడింతలకు పెంచారు. ప్రధానమైన రెవెన్యూ, పట్టణ ప్రణాళిక విభాగాల్లో రెండు వర్గాలకు కాసుల వర్షం కురుస్తోంది. రెవెన్యూ విభాగంలో ఖాళీ స్థలం పన్ను మొదలుకొని కొత్త ఇంటికి పన్ను, పాత ఇంటిపై నిర్మించిన కొత్త ఇంటికి విధించే పన్నుతోపాటు ఇంటి పన్ను మార్పు, తదితర అంశాల్లో పెద్ద ఎత్తున అక్రమ వసూళ్ళ దందా సాగుతుంది. మున్సిపాలిటిలోని కీలక అధికారి ఒకరి కను సన్నల్లోనే సచివాలయాల్లోని రెవెన్యూ, పట్టణ ప్రణాళిక ఉద్యోగులు పని చేస్తున్నారు. ముఖ్య నేత అనుమతి పొందితేనే సచివాలయాల్లో ఆ విభాగాల్లో దస్త్రాలు ముందుకు కదులుతాయి. చిన్న చితక పనులను ప్రక్కన పెడుతున్న సచివాలయాల్లోని ఆ విభాగాలు పెద్ద పనులపై దృష్టి పెట్టి తిలాపాపం తలాపిడికెడు పంచుకుంటున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో అభివృద్ధి పనులు కాంట్రాక్టర్లు చేపట్టడం ఒక వంతయితే చేపట్టిన పనులు పూర్తి చేసి బిల్లులు పొందే వరకు పర్సంటేజీల రూపంలో దండుకుంటున్నారు. ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు రూ. 15 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. అభివృద్ధి పని మొదలు పెట్టినప్పటి నుంచి ఎం బుక్‌ల నమోదు సిఎఫ్ఎంఎస్‌లో పొందు పరచే వరకు పర్సంటేజీల రూపంలో అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారు. ఇకపోతే పారిశుధ్య విభాగంలో త్రవ్వే కొద్ది అవినీతి అక్రమ వసూళ్ళ ఊడలు విస్తరించాయి. ప్రధానంగా ప్రభుత్వ వాహనాలకు వినియోగించే డీజల్‌ను సొంత వాహనాలకు వినియోగించుకుంటూ ప్రభుత్వ వాహనాలకు వినియోగిస్తున్నట్లు నమోదు చేస్తున్నారు. ఇందులో పై స్థాయి నుంచి క్రింది స్థాయి వరకు అక్రమవసూళ్ళలో ప్రతి ఒక్కరు తమవంతు పాత్రను పోషిస్తున్నారు. ఇప్పటికేనంద్యాల మున్సిపాలిటిలోకొన్ని విభాగాలు విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖ, లోకాయుక్తాతోపాటు మరికొన్ని విచారణలను ఎదుర్కొంటున్నారు. నంద్యాల మున్సిపాలిటి అభివృద్ధిలో ముందుకు మూడు అడుగులు పడుతుంటే అక్రమ వసూళ్ళ అవినీతి ఆరు అడుగులు పడుతున్నాయి. మున్సిపాలిటిలో ఎలాంటి అవినీతి, అక్రమ వసూళ్ళు లేకుండా స్వచ్ఛమైన నీతివంతమైన పాలన అందిస్తున్నట్లు ప్రతి విభాగం చెప్పుకొస్తుండటం కొసమెరుపు.

# మున్సిపల్ పాలకవర్గానికి నాలుగేళ్లు

★పాలనపై కౌన్సిల్‌లో హర్షం
★ఉగాది, రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిల్
★బకాయిలపై 50 శాతం రాయితీ అన్న టిడిపి ఫ్లోర్ లీడర్
★వైకాపా హాయాంలో 100 శాతం రాయితీ ఇచ్చాం అన్న వైస్
★తాగునీటి సమస్య తీర్చేందుకు 182 కోట్ల నిధులు సాదించిన బివి
★42 అంశాల అజెండా ఆమోదం తాగునీటికై ఎమ్మెల్యేబివి

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గానికి నాలుగేళ్లు ముగించుకుంది.. ఇంతవరకు చైర్మన్ కెఎస్ రఘు అధ్యక్షతన సభ గౌరవ సభగాను , అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్లతో ముందుకు పోయిందని కౌన్సిల్ కొనియాడింది.. ఇందుకు పాలక పక్షం హర్షం వ్యక్తం చేసింది.. బుదవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ముందుగా అజెండాలోని 42 అంశాలకు ఆమోదం లభించింది. ఈ నెల 30, 31 వతేదిల్లో ఉగాధి, రంజాన్ లాంటి పర్వదినాలు నేపద్యంలో వైకాపా , టిడిపి కౌన్సిలర్లు, చైర్మన్ కెఎస రఘుతో పాటు పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి ఫ్లోర్ లీడర్ దయాసాగర్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాంత తాగునీటి సమస్య నివారణకు గాను గతంలో ఏఐబిపి ద్వారా నిధులు సాదించి 19 కి.మీ దూరన ఉన్న గాజులదిన్నె జలాశయం నుండి తాగునీరు అందిర్చ్బ చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి మరోమారు యుఐడిఎఫ్ నిధులు 182 కోట్లు సాదించి తెచ్చారని దీంతో తాగునీరు సమస్యకు చెక్ పడబోతుందన్నారు. ఇక మున్సిపల్ పాత బకాయలపై ప్రస్తుత కూటమి పాలన చెల్లింపులపై 50 శాతం రాయితీ అందించిందన్న దయాసాగర్ మాటకు మాటగా గత ప్రభుత్వం వైకాపా 100 శాతం రాయితీ అందించిందని వైస్ చైర్మన్ సమాదానం అందించారు.. ఈ సమావేశంలో కౌన్సిలర్ కాశీంబేగ్ మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ఈద్గా దగ్గర సమస్యలు తీర్చాలన్నారు. అక్కడ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి వివిద శాఖల అదికారులు, కౌన్సిలర్లు,పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలు సమయపాలన పాటించడం లేదు-విసి.రంగస్వామి



సిబ్బందితో మాట్లాడుతున్న విసి. రంగస్వామి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ఉపాధి కూలీలు సమయపాలన పాటించడం లేదని ఉపాధి హామీ విసి. రంగస్వామి అన్నారు. బుధవారం మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా అయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు వేసవి ని దృష్టిలో ఉంచుకొని సమయపాలన పాటించాలని సూచించారు.ఉదయం ఏడు గంటలకల్ల పని ప్రదేశానికి చేరుకోవాలని సూచించారు. కనీస కొలతలు ప్రకారం పని చేయడంలేదని, కొలతలను బట్టి వేతనం ఉంటుందని, అందుకు రోజులో కనీసం మూడుగంటలు పని చేయాలనీ తెలిపారు. అందుకు మెటీలు చర్యలు తీసుకోవాలని సూచించాసారు. అనంతరం వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలకు ఎండ వేడిమి నుండి నీరసం చెందకుండా నీళ్లలో కలుపుకొని త్రాగుటకు ఓఆర్ఎస్ పాకెట్లు ఎంపీడీఓ చేతుల మీదుగా ఎఫ్ఏలకు అందించారు.

## పీఎం యోగా అవార్డులకు ఆన్లైన్ దరఖాస్తులకు ఆహ్వానం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ప్రోత్సహించడంమరియు అభివృద్ధి చేయడంద్వారా సమాజంలో గణనీయమైన ప్రభావాన్ని చూపిన వ్యక్తులు సంస్థలు గుర్తించి సత్కరించడం కొరకు భారతప్రభుత్వం, ఆయుష్ మంత్రిత్వ శాఖవారు జాతీయ మరియు అంతర్జాతీయ"స్థాయిలో "యోగా" "అభివృద్ధి మరియు ప్రమోషన్‌కు అత్యుత్తమ కృషి –చేసినందుకు 2025 సంవత్సరానికి ప్రధానమంత్రి యోగా అవార్డుకు ఆన్లైన్‌ద్వారాదరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ అవార్డులు నిష్కళంకమైనట్రాక్ రికార్డ్ మరియు యోగా ప్రమోషన్ మరియు అభివృద్ధికి అత్యుత్తమసహకారం అందించిన వ్యక్తులు / సంస్థలకు ఇవ్వబడతాయి.అర్హత ఉన్న వ్యక్తులు / సంస్థలు https://innovateindia.mygov.in/pm-yoga-awards-2025 ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వయంగా దరఖాస్తులను మార్చి31,2025 ఆన్లైన్లోసమర్పించవలెనని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి,ఎం.ఎన్ .వి రాజు తెలిపారు.కావున నంద్యాల జిల్లాలోని అర్హత కలిగిన యోగా క్రీడాకారులు సంస్థలుమరియు యోగా ప్రమోషన్ యోగ అభివృద్ధికి విశేష కృషి చేసిన వారు పైన తెలిపిన ఆన్లైన్ వెబ్ సైట్ దరఖాస్తులను సమర్పించాలనితెలిపారు. ఇతర వివరాల కొరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఫోన్ నంబర్ ను 8712622576 సంప్రదించాలాన్నారు.

## పద్మవిద్యవికాస్ స్కూల్‌లో ఇఫ్తార్ విందు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** రంజాన్ పండుగను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని పద్మవిద్యవికాస్ స్కూల్ నందు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని కరస్పాండెంట్ బడే సాహెబ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని పట్టణంలోని 14, 15వ వార్డులలో ఉన్న చిన్న మజీద్‌లకు చెందిన ముస్లిం సోదరులకు మా స్కూల్ తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

## రేపు 'మీ సమస్య - మా పరిష్కారం'

(మొదటిపేజి తరువాయి..)

అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. కావున కర్నూలు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయం ప్రకటనలో కోరింది.

## మంత్రి బి.సి ఆదేశాల మేరకు ఇఫ్తార్ విందు ఏర్పాటు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న బి.సి రామనాథ్ రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం మైనార్టీ సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఉపవాస దీక్షలు తీసుకుంటున్న ముస్లీం సోదరులకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వారి సోదరులు బి.సి రామనాథ రెడ్డి పర్యవేక్షణలో వంటకాలను వండించి పట్టణంలోని 28 మసీదుల్లో ఉపవాస దీక్షలు విరమించే సుమారు 10వేల మంది ముస్లీం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో మంత్రి బి.సి జనార్ధన్ రె డ్డి ముస్లీం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా బుధవారంనాడు బనగానపల్లె పట్టణంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ హజరత్ సయ్యద్ అద్దాల్ హుసేని ఖాద్రీ సాహెబ్ మరియు ఆదిల్‌హుసేన్ ఖాద్రీ సాహెబ్ ఫాతేహాలు సమర్పించడం జరిగింది. అనంతరం ముస్లీం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అలాగే బి.సి రామనాథ్‌రెడ్డి ఇఫ్తార్ విందును వడ్డించడం జరిగింది.

## తప్పిపోయిన తల్లి,పిల్లలను భర్త వద్దకు చేర్చిన పోలీసులు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మహాలక్ష్మి నగర్‌లో నివాసముంటున్న తల్లి,ఇద్దరు పిల్లలను భర్త వీరేష్‌కు అప్పజెప్పినట్లు సిఐ శేషయ్య బుధవారం తెలిపారు. వివరాల మేరకు ఈ నెల 18న మహాలక్ష్మి నగర్‌లో నివాసముంటున్న గోరంట్ల రవ్యలత భర్తతో గొడవపడి తన ఇద్దరు పిల్లలు మాన హేత్విక శైని, మాను భాను రత్నాకర్‌లతో ఇంటి నుండి బయటకు వెళ్లిపోయింది. ఈ విషయమై భర్త ఈ నెల 20న త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని సిఐ తెలి పారు. ఆయన ఇచ్చిన పిర్యాదు మేరకు బుధవారం సాయంత్రం భార్య,ఇద్దరు పిల్లలు వన్ స్టాప్ సెంటర్ వద్ద ఉన్నారని ఉమెన్ ఎస్ఐ లలితమ్మ ఇచ్చిన సమాచారంతో వారిని స్టేషన్‌కు తీసుకొచ్చి భర్త వీరేష్‌కు అప్పజెప్పినట్లు తెలిపారు.

## ఉపాధి పనులలో లక్ష్యం అధిగమించాలి.. ఎంపీడీవో దశరథ రామయ్య


మాట్లాడుతున్న ఎంపీడీవో

మిడుతూరు మేజర్ న్యూస్ : ఈ ఆర్థిక సంవత్సరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఏపీఓతో మండల పరిషత్ కార్యాలయము లో ఎంపీడీవో దశరథ రామయ్య సమావేశం నిర్వహించారుసమావేశంలో 2024-25 సంవత్సరమునకు ప్రభుత్వం వారు కేటాయించిన లేబర్ టార్గెట్ 100కు 100% సాధించినందుకు అందరు ఫీల్డ్ అసిస్టెంట్లు అభినందించారు ఫారం ఫండ్ గోకులం షెడ్స్ టార్గెట్ కు అనుగుణంగా పూర్తి చేయవల సినదిగా అందరు ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు.మండలములో కేటాయించిన 1500 మంది లేబర్ టార్గెట్ ఈ మూడు రోజుల లోపల 100 శాతం పని కల్పించవలసినదిగా జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి పని కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశించారు మరికొద్ది రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది కావున వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి ఒక్కరికి పని కల్పించి కొన్ని దినాల లక్ష్యం అధిగమించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీవో జయంతి ఈసీ రాములమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ విస్తరణ పెరగాలి

-జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రశేఖర్

సి.బెళగల్ మేజర్ న్యూస్ : ప్రస్తుత వ్యవసాయంలో లాభం కంటే నష్టమే ఎక్కువని అందుకు ప్రకృతి వ్యవసాయం ఉత్తమమని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రశేఖర్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని ముడుమల గ్రామ రైతు సేవ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై 2025-26 ప్రణాళిక కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ సీజన్ లో ప్రకృతి వ్యవసాయ రైతులు


ఒఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ

పెరగాలన్నారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ఇటు రైతులకు, అటు భూమిని మేలు చేసేదిగా ఉంటుందని, ప్రస్తుత వ్యవసాయం రైతుకు లాభసాటిగా లేదన్నారు. అందుకు ప్రకృతి వ్యవసాయం ద్వారా జీరో బడ్జెట్ వ్యవసాయం చేసి లాభాలు పొందవచ్చున్నారు. గ్రామ గ్రామాన రైతులకు ఏకా కాల పంటలు కాకుండా అంతర్ పంటలు వేసుకోవాలని,పెరటి తోటలు, నవదన్యాలు సాగు చేయాలనీ సూచించారు. అనంతరం ఉత్తమ రైతు లక్ష్మన్నను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బతుకమ్మ,ఎన్ఎఫ్ఎ. జగదీశ్,వివిఎ. నాగన్న,ఎంటీ. వెంకటేష్,మండల ఇంచార్జి రవిసాగర్,యూనిట్ ఇంచార్జులు వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పుసులూరు ఎంపీటీసీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నంద్యాల టౌన్ మేజర్ న్యూస్: మండల పరిధిలో ని పుసులూరు గ్రామం వైఎస్సార్సీపీ ఎంపీటీసీ ముక్కర సుదర్శన్ రెడ్డి గుండె సంబంధిత వ్యాధితో చికిత్స కొరకు ఇండస్ హస్పెటల్ నందు చేరాడు.ఈ సందర్భంగా ముక్కర సుదర్శన్ రెడ్డిని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి ఇండస్ హాస్పెటల్లో కలిసి పరామర్శించారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడారు.అధైర్య పడవలసిన అవసరం లేదని త్వరలో ఆరోగ్యంతో ఇంటికి వస్తారన్నారు. శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి తో పాటు దేశం సుధాకర్ రెడ్డి,ముక్కర దశరధరామిరెడ్డి, కౌన్సిలర్ కృష్ణమోహన్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు దాదా, నజీర్ సుదర్శన్ రెడ్డిని పరామర్శించారు.

## దంతాల సంరక్షణపై అవగాహన అవసరం

ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ : దంతాల సంరక్షణ పై ప్రతిఒక్కరికి అవగాహన అవసరమని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ సుజాత అన్నారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే సందర్భంగా బుధవారం డాక్టర్ సుజాతమ్మ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ సుజాత మాట్లాడుతూ ప్రజలు దంతాలపైన ఆరోగ్యమైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఆళ్లగడ్డ దంత వైద్యులు డాక్టర్ మహ్మద్ బాషా మాట్లాడుతూ ప్రజలు దంతాలపైన అతి జాగ్రత్తగా ఉండాలన్నా రు. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయాలని అదేవిధంగా కూరగాయలు, పండ్లు ఎక్కువ తీసుకోవాలన్నారు. దంతాల సంరక్షణకు ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుని సంప్రదించాలని, ఏదైనా దంతం పుచ్చిన వారు గర్భం రాకముందే దంత వైద్యున్ని సంప్రదించి వారికి వైద్యం చేయించుకోవాలన్నారు. మద్యపానం, గుట్కాలు, కిల్లిలు, ఆకులు నమలకూడదని తెలియజేశారు.డాక్టర్ శబ


మాట్లాడుతున్న వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత

నం,డాక్టర్ రాధిక జ్యోతి, డాక్టర్రెడ్డి కిషోర్, డాక్టర్ చంద్రశే ఖర్ రెడ్డి, డాక్టర్ శబరీష్, రాష్ట్ర ఏపీఎస్ ఇన్ జీజీఎస్ దస్తగిరి రెడ్డి, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే అఖిలప్రియ


రమేష్ను పరామర్శిస్తున్న భూమా అఖిలప్రియ

దొర్నిపాడుమేజర్,న్యూస్: మండల పరిధి లోని గుండుపాపల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రమేష్పై గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు మంగళవారం రాత్రి గొడ్డలితో దాడి చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జిల్లా కేంద్రమైన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్ను కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అలాగే కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకులు మారినా.. ఆదోనిలో సమస్యలు మాత్రం తీరలేదు

-మున్సిపల్ కౌన్సిల్లో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంపై ఉన్నంత శ్రద్ధ, ప్రజా సమస్యలపై లేదు

-మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో సీపీఎం నాయకులు

ఆదోని టౌన్, మేజర్ న్యూస్:

కర్నూలు జిల్లాలోనే దాదాపు 160 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆదోని మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో ప్రజాప్రతినిధులు ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలు చేసుకోవడంపై ఉన్నంత శ్రద్ధ.. పట్టణ ప్రజా సమస్యలపై వారు ఏమాత్రం చొరవ చూపడంలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ, సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్నలు మండిపడ్డారు. ఆదోని పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది పాలకులు మారినా.. ఆదోని పట్టణంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఏళ్ల తరబడి సమస్యలు తిష్ట వేసుకుని ఉన్నాయన్నారు. పట్టణంలో తీవ్ర త్రాగునీటిఎద్దడి ఉందని, పట్టణ జనాభాకు అనుగుణంగా ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు అదనంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నిర్మించాలని, పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై బైపాస్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ మెడికల్ కళాశాలనిర్మాణపనులు వెంటనే పునః ప్రారంభించాలని సూచించారు. పట్టణం నడిబొడ్డున కూలడానికి సిద్ధంగా ఉన్న ఓల్డ్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని పునర్నిర్మించాలని అదేవిధంగా కల్లుబావి స్మశానానికి ప్రహరీ గోడ నిర్మించి అక్కడ నీటి సౌకర్యం కల్పించాల ని కోరారు. అరుణ్ జ్యోతి నగర్ లో మహిళలకు మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు మైనార్టీ కాలనీకు ప్రధాన రోడ్డును కూడా నిర్మించాలని పేర్కొన్నారు. పేద రోగులను దృష్టిలో పెట్టుకుని ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటీ స్కాన్ కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నిటిపై మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమను కలిసివారు వినతి పత్రాన్నిఅందజేశారు.ఈకార్యక్రమంలోసిపిఎంనాయకులు తిప్పన్న, గోపాల్, నాగరాజు, వీరేష్, వెంకటేష్, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, అజీమ్ ఖాన్, మల్లయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీపీఎం నాయకులు

## పిజీ రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్న్యూస్ :

రాయలసీమ విశ్వ విద్యాలయం పరిధిలో జరిగినటువంటి పీజీ రెండవ సెమిస్టర్ 2024ఆగస్టుకు సంబంధించిన ఫలితాలు బుధవారం విడుదల చేసినట్లు వైస్ చాన్సలర్ వి వెంకట బసవరావు తెలిపారు. ఈ పరీక్షలకు 295మంది పరీక్షలు రాయగా 278మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. పిజీ సెమిస్టర్-2లో 145మంది పరీక్షలు రాయగా 130మంది ఉత్తీర్ణులయ్యారు. సప్లిమెంటరీలో 33మంది పరీక్షలు రాయగా 26మంది పాసయ్యారు. పిజిలో 57మంది పరీక్షలు రాయగా 40మంది పాసయ్యారని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకే ప్రజావేదిక..ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

గడివేముల మేజర్ న్యూస్:

ప్రజా సమస్యల పరిష్కారం కొరకే ప్రజావేదిక నిర్వహిస్తున్నారని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. గడివేముల మండల పరిషత్ కార్యాలయములో బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని ప్రజల సమస్యలు పరిష్కారం కొరకే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి ఎక్కువగా గ్రామాల లో మంచినీటి సమస్య ఉందని వినతులను అందించాలని తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలకు చెందిన అధికారులు గ్రామంలో నీటి సమస్య లేకుండా చూడా



లని అధికారులను తెలిపారు. గ్రామాలలో అధికారులు పర్యటించి ఎక్కువగా నీటి సమస్య ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా అందించాలని ఆదేశించారు. స్మశాన వాటికకు స్థలం లేని గ్రామాలలో స్థలాన్ని కేటాయించి ఉపాధి నిధుల కింద కాంపౌండ్ నిర్మిస్తామని తెలిపారు. చాలా గ్రామాలలో పాఠశాలలకు సగం బాగానే కాంపౌండ్ నిర్మించి వదిలేశారు. దీనివల్ల పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని త్వరలో వాటి ని కూడా కాంపౌండ్ నిర్మిస్తామన్నారు. ఏప్రిల్ నెలలో వచ్చేఉపాధి నిధులతో పంట పొలాలకు వెళ్లడానికి రస్తా సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎక్కువగా వినతి పత్రాలు రెవెన్యూ సమస్యలపై వచ్చాయని రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టి రెవెన్యూ సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మండలంలోని ఐదు పొదుపు లక్ష్మీ గ్రూపులకు 38 లక్షల చెక్కును పొదుపు మహిళలకు అందించారు. మాజీ సర్పంచ్ జమాల్ బాషా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికు గడివేములలో ముస్లిం సోదరులు నూర్ భాషా సోదరులు ఎక్కువగా ఉన్నారు. ఈద్గా లేక ఇబ్బంది పడు తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రెండు కోట్ల నిధులతో మంజూరైన బైపాస్ రోడ్డును త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు వచ్చే సీజన్ కల్లాఅలగనూరు రిజర్వాయర్ కట్ట పనులను ప్రారంభించి పనులను త్వరగా పూర్తిచేశాలా చర్యలు చేపట్టాలని మాజీ సర్పంచ్ జమాల్ బాషా ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందించారు.అనంతరం కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్రెడ్డి, సర్పంచ్ అనసూయమ్మ, సర్పంచ్ మాలిక్ భాష,సర్పంచ్ గంగాధర్రెడ్డి, సర్పంచ్ రవణమ్మ, టిడిపి నాయకులు వంగాల మురళీమోహన్ రెడ్డి, హర్షవర్ధన్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, ఎస్ ఏ రఫీ, పంట రామచంద్రారెడ్డి, కంది శ్రీనివాసులు, రాచమను శ్రీనివాసులు, గిరిబాబు, సుకుమాచారి, రాజునాయక్, గంజర్ల గణేష్ రెడ్డి, దేశం రమణారెడ్డి,మాజీసర్పంచ్ జమాల్బాషా,బత్తుల సుభద్రమ్మ, వడ్డ లక్ష్మీదేవి, హైమావతమ్మ, తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, అన్ని శాఖ లకు చెందినఅధికారులు,టిడిపినాయకులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 27 మార్చి 2025

# సమాజ సేవకు తోడ్పాటు అందించండి - ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** సమాజ సేవకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా తోడ్పాటు అందించాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం బేతంచర్ల పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు మాజీ ఎంపీటీసీ టిడిపి నాయకులు బుగ్గన ప్రభాకర్ రెడ్డి తమ సొంత నిధులతో రూ.లక్ష వెచ్చించి ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే కోట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు,చికిత్స తీసుకుంటున్న గర్భిణీలకు, బాలింతలకు వాటర్ ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.దాత బుగ్గన ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఫజుల్ రెహ్మాన్,కమిషనర్ హరి ప్రసాద్, ప్రభుత్వ వైద్యులు వెంకటేష్, స్వప్న వాణి ప్రియ,వెంకటేశ్వర్లు నాయకులు బీమేశ్వర రెడ్డి,ఉన్నాం ఎల్లా నాగయ్య, బుగ్గన ఆనంద్ రెడ్డి,గౌరు రామిరెడ్డి, జనసేన నాయకులు శ్రీకంటి మధు,పోల మధు,మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను పెట్టుబడికి అనుకూలమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం

- దేశీయ ఉత్పత్తుల పెంపకానికి పెద్ద ఎత్తున చర్యలు
- సీఎం సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి



సీఎం సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో 15శాతం ప్లస్‌గ్రోత్ రేట్ సాధించే దిశగా జిల్లా ప్రగతి ప్రణాళికలను రూపొందించడంతో పాటు స్థూల ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజు నంద్యాల జిల్లా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా ప్రగతి ప్రణాళికలను 15శాతం ప్లస్ గ్రోత్ రేట్ చేశామని రాష్ట్ర ముఖోయమంత్రికి వివరించారు. జిల్లా వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు పర్యాటకం వల్ల 43శాతం, సర్వీసు విభాగం ద్వారా 39శాతం, పరిశ్రమల వల్ల 18శాతం మొత్తంగా వందశాతం జీవిఆర్ జిల్లా అభివృద్ధికి సహకరిస్తునుఆ్నయన్నారు. జిల్లాను 46వేల 555కోట్ల జివిఎకు 15.45శాతంతో పెంచేలా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి జిల్లాలో 65శాతం బీడు భూములు ఉన్నాయని, వాటిలో సుమారు 40వేల ఎకరాల్లో భూసాంద్రతను బట్టి సోయా, బజ్రా, బ్లాక్‌గ్రాం తదితర వాటిని పెంచడానికి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రాల సహ కారంతో పాటు స్పెషల్ సిఎస్ఆర్, వ్యవసాయ యూనివర్శిటీ సహకారం కూడా తీసకుంటామని ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో దేశీ రకాల ఉత్పత్తులను పెంచడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవడంతో పాటు ప్రకృతి వ్యవసాయంపై రైతులు మక్కువ చూపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 500ఎంఎస్ఎంఈల యూనిట్లకు, పిఎం కుసుమ్ కింద విద్యుత్ ఉపకేంద్రాలకు 190ఎకరాలు, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లకు స్థలాలు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. శ్రీశైలం, సంగమేశ్వరం, నంద్యాల జిల్లాలో ఎక్కువ శాతం శైవ క్షేత్రాలు ఉన్న నేపథ్యంలో వచ్చే భక్తుల కోసం బడ్జెట్ హోటళ్ళ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కుందూనది వంతెన, జొలదరాశి ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణ నష్టపరిహారం తదితర ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ వివరించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో హార్టికల్చర్, లైవ్ స్టాక్ అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తలసరి ఆదాయాన్ని పెంచాలన్నారు. ఉద్యానవన పంటల సాగు విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉందన్నారు. ప్రత్యేకించి జోన్5లోని అనంతపురం, నంద్యాల, శ్రీసత్యసాయి, కర్నూలు, వైయస్సార్ కడప తదితర ఐదు జిల్లాల్లో ఉద్యాన పంటలను విస్తృత స్థాయిలో సాగు చేయడం జరుగుతోందన్నారు. ఈ పంటల సాగు విషయంలో ఫ్రీ హార్వెస్టింగ్, హార్వెస్టింగ్, పోస్ట్ ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. టెంపుల్ టూరిజానికి విస్తృత స్థాయిలో అవకాశాలు ఉన్నాయని అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. రిజర్వాయర్లలోని భూ ఉపరితల జల మట్టాలు తగిన స్థాయిలో విలువ ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డీఆర్వో రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వలసవెళ్ళారు - ఇంటిని దోచేశారు

- కందుకూరులో భారీ దొంగతనం
- స్టేషన్‌చుట్టూ తిరుగుతున్న బాధితులు



విలేకర్ల ముందు వాపోతున్న బాధితులు



బీరువాను ద్వంసం చేసిన దొంగలు

**కోసిగి మేజర్ న్యూస్:** పొట్టకూటికొరకు వలస వెళ్ళిన ఇంట్లోకి దొంగతనానికి పాల్పడిన సంఘటన కందుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కందుకూరు గ్రామానికి చెందిన కమలమ్మ, ఆనంద్ దంపతులకు చెందిన ఇంట్లో దొంగలుపడి 60తులాలు వెండి, 2తులాల బంగారం దొంగలించినట్లు బాధితులు విలేకర్ల ముందు వాపోయారు. జనవరి 19న గుంటూరుకు వలస వెళ్ళడం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు గ్రామానికి రాలేదన్నారు. అయితే మార్చి 16వ తేదీన కరెంటు బిల్లు కట్టాలని మా తమ్ముడు వెళ్ళి ఇంటిని చూడగా తాళంను, బీరువాను పగలగొట్టి చెల్లాచెదారంగా పడిఉన్న విషయాన్ని వాళ్ళ అక్క నందమ్మకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే 100కి కూడా సమాచారం ఇచ్చామని 10రోజుల క్రితమే పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదుచేశామన్నారు. అయితే కానిస్టేబుళ్ళు తూ..తూ..మంత్రంగా పరిశీలించి చేతులు దులుపుకున్నారన్నారు. కేసు నమోదుచేయకుండా పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతన్నామని తమకు అనుమానమున్నవారిపై కూడా ఫిర్యాదుచేయడం జరిగిందన్నారు. ఇటీవల బదిలీ అయిన యస్ఐ చంద్రమోహన్‌కు తెలిపామని ఆయన బదిలీ కావడంతో కొత్త యస్ఐ వచ్చేవరకు ఉండమని పోలీసులు సూచించారన్నారు. కావున ఇప్పటికైనా పోలీసులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# ప్రజా గ్రీవెన్స్‌కు విశేష స్పందన



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే



నష్ట పరిహారం పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది ప్రజా ప్రభుత్వమని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తహశీల్దార్ ఆవరణంలో బుధవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరగడంతో లోటు బడ్జెట్‌లో రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షకుడు కావడంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ గ్రీవెన్స్‌లో 130 అర్జీలు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్ గౌడు, ఎంపీడీఓ మధుసుధన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు అన్నారపు శేషి రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖలీలుల్లా ఖాన్, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**రాయితీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ :** పట్టణంలోని రైతు సేవా కేంద్రం వద్ద శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ రాయితీపై వ్యవసాయ యంత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్‌లు పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. తొమ్మిది కొయ్యల కిల్లర్, 10 థైవాన్ హోండా స్ప్రేయర్లు, తదితర పనిముట్లను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. పనిముట్ల కోసం రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డ్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. 2023 సెప్టెంబరులో ఆత్మహత్య చేసుకున్న దూపం నాగేశ్వర్‌రావు అనే రైతు భార్య పద్మావతమ్మకు రూ.7 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా అటవీ శాఖ అధికారిణి నాగమునేశ్వరీ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే కేసులు పెడతారా..!



మాట్లాడుతున్న న్యాయవాది మహేంద్రనాథ్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని హైకోర్టు న్యాయవాది మహేంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని త్రీ టౌన్ పోలీసులు న్యాయవాదిపై నమోదు చేసిన కేసుకు వ్యతిరేకంగా కర్నూలు బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన హైకోర్టు న్యాయవాది వి మహేంద్రసింగ్ మాట్లాడుతూ తను బంధువుల ఇంట్లో ఉండగా పోలీసులు స్టేషన్‌కు రమ్మని చెప్పారని ఎందుకు స్టేషన్‌కు రావాలని ప్రశ్నించడంతో అక్రమ కేసులు పెట్టారన్నారు. ప్రశ్నిస్తే కేసులు ఎలా పెడతారని ఈ విషయంపై ప్రైవేటు కేసు వేశామన్నారు. కోర్టు సైతం ఈ ఘటనపై పోలీసుల తీరును తప్పు పట్టిందని న్యాయవాదులు తెలిపారు. న్యాయవాదిపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

**సిఐ వివరణ :** న్యాయవాది మహేంద్రనాథ్ రెడ్డి తన కుటుంబ సభ్యులను కాపాడుకునేందుకే పోలీసులపై అసత్య ప్రచారం చేస్తున్నాడని త్రీటౌన్ సిఐ శేషయ్య తెలిపారు. ఓ మహిళ కేసులో విచారించేందుకు పురుషోత్తంరెడ్డి ఇంటికి వెళ్లిన పోలీసులపై పురుషోత్తం రెడ్డితో పాటు మరికొంతమంది కలిసి కానిస్టేబుల్‌పై దాడి చేయడమే కాకుండ అసభ్య పదజాలంతో దూషించడం జరిగిందన్నారు. వారిని కాపాడేందుకే న్యాయవాది మహేంద్రనాథ్‌రెడ్డి తనపై, తమ సిబ్బందిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సిఐ పేర్కొన్నారు.



త్రీటౌన్ సిఐ శేషయ్య

# మాజీ డీసీసీ బుచ్చిబాబు మృతి పార్టీకి తీరనిలోటు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ డిసిసి అధ్యక్షుడు బుచ్చిబాబు మృతి పార్టీకి తీరనిలోటు అని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు అన్నారు. అనారోగ్య కారణంగా గత వారంరోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బుచ్చిబాబు బుధవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అభిమానులు, బంధువులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు బజారన్న, అనంతరత్నం, లాజరస్, ఖాజాహుస్సేన్ తదితరులు వున్నారు.